# పఠనము - 4

# దేవుని వాక్యమును చదువుట

## ఎదుగుటకు అవసరత

ఇపుడు నీవు క్రైస్తవుడునై యుండుటలో, నీవు నూతన సృష్టివి, అనగా నీవు తిరిగి జన్మించితివి (2కొరింథీ 5:17) ఎదుగుటకు ఆత్మీయముగా నీ చిన్న బాలికలే లేక బాలుడలే. దేవుని వాక్యము ఇలా చెబుతున్నది.

> "క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారై, నిర్మలమైన వాక్యమును పాల వలన రక్షణ విషయములో ఎదుగు నిమిత్తము, ఆ పాలను ఆపేక్షించుడి". (1పేతురు 2:2)

పాలు అనగా ఇక్కడ దేవుని వాక్యము (బైబిలు) అని సూచించుచున్నది. దీనిని మనము అనుదినము చదువూచూ, ధ్యానముంచుచూ విధేయత చూపవలెను. ఇది క్రైస్తవ ఎదుగుదలకు ఆధారము. అది లేకుండా మనము ఆత్మీయముగా చిన్నవారమే మనము ఎదుగలేము.

## ఏమి చేయవలెను

బైబిలు గ్రంథములలో ఒక గ్రంధము ఏదైనా నూతన నిబంధనలో ఒక చక్కని ప్రస్తుతకాల అనువాదములలో ఒకటి ఉండుట చాలా ప్రాముఖ్యత, సులభముగా చదువుటకు, "గుడ్ న్యూస్ ఫర మోడరన్‌మేన్ "లేక" లివింగ్ బైబిలు" అయితే మేము రికమండ్ చేయు తర్జుమా" న్యూ ఇంజర్నేషన్ వెర్షన్ "చాలా మంచిది క్రైస్తవులుగా మనము, ప్రతీదినము బైబిలు గ్రంథములో కొన్ని అంశములు వేరు పర్చవలెను. నిజముగా చెప్పాలంటే, ఒక్క దినము కూడా దేవుని వాక్యమును చదువకుండా పోనియ్యకూడదు. నూతన నిబంధనలో ఒక చక్కని ఆరంభము యోహాను సువార్త నుండా మొదలగుట మంచిది. రోజుకు ఒక అధ్యాయమును చదువుము.

నీవు చదవక ముందు ప్రార్థన చేసుకొని ఇట్లైతే, దేవుడు నీకు ఏది అవుసరమో దానిని చూపించును. నిన్ను నీవే "దేవుడునుతో ఏమి చెప్పుచున్నాడు?" అని అడుగుకొనుము. అయితే ఆయన చెప్పు వాటిని విదేయత చూపుటకు అంగీకరించుము. కాబట్టి పాత నిబంధనలోనికి వెళ్ళకముందు, యోహాను సువార్తను చదివిన తరువాత, మరలా చదివి, నూతన నిబంధనంతటిని చదువుము.

## సలహాలు :

— నీ బైబిలులో వచనములు కొన్నింటిని అనగా అవుసరముగు వాటిని నీవు అండర్‌లైన్ చేసిన్నట్లైతే, భవిష్యత్‌లో నీకు ఉపయోగపడును.

— నీకు అట్ట మరియు పెన్ను ఉన్నట్లైతే, వ్రాయుటకు వీలుగాను, దేవుడు చెప్పువాటిని లిఖించుటకును ఉపయోగమునుగాను, దేవునితో నీకున్న సహవాసమును పెంచుకొనవచ్చును.

— విశ్వాసులముగా, దేవుడునికిచ్చు వాగ్ధానములను కంఠస్తము చేసిన్నట్లైతే, వాటిని అర్ధవంతముగా ఉపయోగపర్చవచ్చును.

— వచనములు అర్ధము చేసుకొనుటకు ఎక్కువ కష్టపడకుము. తప్పని సరిగా దేవుడు అన్నింటిని నీకు చూపించును. మరియు మీ ప్రాంతములోనున్న సంఘమును అడిగి తెలుసుకొనవచ్చును.

— ఆ ప్రాంతీయ సంఘమువారు వారములో మధ్యన ఏదో రోజున బైబిలు పఠనలు ఉండును, లేదా గుంపుల సంభాషణ యుండును. వారితో కలిసిన్నట్లైతే దేవుని వాక్యజ్ఞానలును పెందుకొవచ్చును.

— అనుదిన ఆత్మీయాహార సలహాలు నీవు చుదువటకు, గ్రహంచుటకు సహాయపడును. మీ ప్రాంతీయ సంఘమువారిని సలహాలకొరకు అడుగుము.

## మార్గమును చూపించుట

క్రైస్తవ జీవితము ఒక ప్రయాణము లాంటిది అందువలన దేవుని వాక్యము ఇలా వర్ణించుచున్నది

"నీ వాక్యమును పాదములకు దీపమును, నా త్రోవకు వెలుగునై యున్నది."

(కీర్తన 119:106)

దేవుని వాక్యమునందు (బైబిలు) మనము చదివి, ధ్యానించితే దేవుడే మనకు సలహాలనిచ్చి ఆయన మనతో మాట్లాడును. బైబిలు మన సృష్టికర్త యొక్క చేతి పుస్తకము. అది ఎన్నో సలహాలను ఇచ్చి, దేవుడు ఎవరు, ఆయన సృష్టిని అర్థము చేసికొని, మనము వ్యక్తిగతముగా ఒక్కక్కరమై యున్నామని గ్రహించగలము. అంతేకాక, మనము ఏయే సంగతులను మనము పాటించవలెనో, మరియు మన జీవితములో దేవునిని ఎట్లు సంతోష పర్చగలమో మనకు తెలియపర్చుదును, మరియు ఎంతో చక్కగా మనము ఆయనను సేవించగలమో తెలుపును. కాబట్టి మనము దానికై సమయము తీసుకొని చదువవచ్చును.

"నీ వాక్యములు వెల్లడిగుట తోడనే వెలుగుకలుగును, అవి తెలివిలేనివారికి తెలివి పుట్టించును." (కీర్తన 119 : 130)

## దేవుని వాక్యము ఏమి చేయగలదు ?

దేవుని వాక్యము మనకు సమస్యలు ఎదుర్కొనుటకును, తురువారు అవ్వకుండా సహాయము చేయును. విషయములు ఎలా ఉన్నవి, వాటిని గ్రహించుట ఎట్లు, దేవుని సత్యములలో బయలుపర్చును. నీవు లేఖనములను నమ్మవచ్చును,

"దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండున్నట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకు ప్రయోజనకరమైనది." (2తిమోతీ 3:16,17)

దేవుని వాక్యము భోజనము వంటిది, అది మనము దేవునితో నిత్యము ఉండుటకు సిద్ధపర్చును. మన జీవితములో కొన్ని సంగతులును కొలచుకొలమనము, వేటి మీదనైనను ఉపయోగించినపుడు, ఆ సంగతులు, దేవుని వద్ద నుండి వచ్చినవా, లేదా తెలుపుచున్నది.

## మనము నూతన నిబంధనను నమ్మవచ్చునా ?

ఈ క్రిందినున్న టేబుల్‌లో సువార్త యొక్క అధికారము మరియు నమ్మకత్వము

ఇతర ప్రాపంచిక సాహిత్యముతో చూచినపుడు ఇట్లు వర్ణించుచున్నది.

| పురాతన వ్రాతము | తిమోథైడ్స్ యొక్క చరిత్ర | సీజర్ యొక్క గాల్లిక్ యుద్ధము | టాసిటస్ చరిత్రము | నాలుగు సువార్తలు |
|---|---|---|---|---|
| అ) ఆరంభ పుస్తకపు చుట్ట వ్రాత కర్తలు | 460-400క్రీ.శ. | 58-50. క్రీ.పూ. | సుమారు 100 క్రీ.శ. | 65-90 క్రీ.శ. |
| ఆ)పూర్వపు సజీవమైన గ్రంథములు | 900 క్రీ.శ. (+కొన్ని మొదటి శతాబ్దపుముక్కలు | 850 క్రీ.శ. | 800 క్రీశ. | 350. క్రీ.శ. (ఇంతకుముందే గల (గ్రంథపుచుట్టలు) |
| ఇ)ఏ మరియు బి నకు మధ్యగల సుమారుకాలము | 1,300 సం॥లు (400 సం॥లు) ముక్కలు | 900 సం॥లు | 700 సం॥లు | 300 సం॥లు (50సం॥ల ముక్కలు) |
| ఈ ఇప్పటికిని ఉన్న గ్రంథపు కాఫీలు | 8 | 10 | 4 | 2000 సం॥లవరకు |

యేసు పునరుద్ధానుడైనాడను సంగతికి 250-500 మంది చూచిన్నట్లు సాక్ష్యమిచ్చిరి, మరియు పౌలు, ఇతర నూతన నిబంధనా కాలములో వ్రాసినవారు వారి పురాతన గ్రంధములు వ్రాసిరి. ఒకవేళ పురాతన సంఘు రచనాకారులు తప్పు అయిన్నట్లైతే, అనుమానము లేకుండా, ఆ వ్రాసిన గ్రంథపుచుట్టు అధికారము ఎపుడో ఓడిపోయెడిడివి, కాని అలా జరుగలేదు. యేసును గూర్చి ఈ ప్రాపంచిక వ్రాతలువ్రాసి, నాలుగు సువార్తలకు వ్యతిరేకము చెప్పుటలేదు. మరియు భూగర్భ శాస్త్రవేత్తలు కూడాత బైబిలు సత్యమును ఏ మాత్రమును అనుమానము చూపుటలేదు. ఈ అంశములన్నియు నూతన నిబంధన యొక్క నమ్మకత్వమును గూర్చి వ్రాయుచున్నవి.

## ప్రశ్నలు మరియు అంశములు

1 2 తిమోతి 3:16,17లలో ఉన్న నాలుగు అంశములు మనకు లేఖనానుసరముగా చెప్పుచున్నవి, మరియు దేవుని ఉద్దేశము దీనిలో ఏమిటి ?

2. యెహోషువ 1:7,8 ను చదివి, ఈక్రిందనున్న వాటికి సమాధానము వ్రాయుము:

ఎ) దేవుని వాక్యమును చదవకుండా అభ్యంతరపరిచి, మన స్వంత ఉద్దేశములనే కలిగి, అభ్యసింపవలెనా ?

బి) మనకు సమయము ఉండగానే బైబిలు ఆలోచించవలెనా, లేదా;

సి) దేవుని వాక్యమును అనుదిన జీవితములో అన్వయించుకొనవచ్చునా లేక అది క్రియాత్మకముగా మనకు ఉపయోగపడునా ?

డి) దేవుని వాక్యమును ప్రత్యక్షముగా జ్ఞానించిన యెడల మనకు ఏవిధమైన ఫలితములు వచ్చును ?

3. లేఖనములో ఏమైనా నీకు జరుగును? (2 తిమో 3:15)

4. బైబిలు ఇతర పుస్తకముల కంటే ఏవిధమైన తేడా ఉన్నది? (1థెస్స 2:13)

5. బైబిలులో బయలుపర్చిన యేసు బోధలు మనము ఎల్లప్పుడు పట్టుకొని యుండిన యెడల మనకు ఏమి జరుగును? (యోహాను 8:31,32)

6. దేవుని వాక్యమే (క్రీస్తువాక్యము) మన యెడల జరిగించిన యెడల ఏమి? (కొలస్సీ 3:16; రోమా 15:4)

7. యేసు చెప్పెను, "మనుష్యుడు రొట్టె మాత్రము వలన మాత్రమే జీవించడుగదా", ఆలాగైతే, మనము ఎట్లు ఆహారము పుచ్చుకొని, బ్రతుక వలెను? (మత్తయి 4:4)

8. దేవుని వాక్యము ఎట్లు వర్ణించబడెను? (హెబ్రీ 4:12)

9. ప్రభువు మన యెడల ఏమి చేయవలెనని కోరుచున్నాడు మరియు దాని ఫలితమేమి? (కీర్తన 1:1-3)

## ప్రార్థన :

సర్వశక్తిమంతుడైన దేవా, మాకు బయలుపర్చబడిన బైబిలును అనగా దేవుని వాక్యములను ఇచ్చి నందులకు మీకు వందనములు. నాకు చాలా తక్కువ విషయములు నీ గూర్చి తెలియునని గ్రహించితిని గనుక అర్థము చేసుకొనుటకు సహాయము చేయుము. దేవుని వాక్యమును చదువునకొలది కొంత సమయములు కేటాయించుటకు, మరియు అర్థము చేసుకొనుటకు ఎక్కువ సంగతులు నేర్చుకొనుటకు, నీవు చెబుతున్నావో వాటిని బోధింపబడుటకు సహాయము చేయుము. దీనిని యేసు నామమున ప్రార్థించుచున్నాను. ఆమెన్.